ఈ-పేపర్ తెలుగు డైలీ

# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

## హైదరాబాద్‌లో దంచి కొట్టిన వాన.. రేపు, ఎల్లుండి భారీ వర్షాలు!



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 6: హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో గురువారం సాయంత్రం వర్షం దంచి కొట్టింది. ఉరుములు, మెరుపులతో ఈదురుగాలులు వీశాయి. భారీ వర్షానికి నగరమంతా అతలాకుతలమైంది. ముఖ్యంగా బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, అమీర్‌పేట, ఎస్ఆర్ నగర్, ఈఎస్ఐ, యూసఫ్‌గూడ, బోరబండ, పంజాగుట్ట, ఖైరతాబాద్, బషీర్‌బాగ్, కోఠి, అబిడ్స్, ముషీరాబాద్, చిక్కడపల్లి, ఫిలింనగర్, కవాడిగూడ తదితర ప్రాంతాల్లో కుండపోత వాన కురిసింది. కురిసిన భారీ వర్షానికి రహదారులు జలమయమయ్యాయి. వర్షం ధాటికి రాహదారులన్నీ నీటమునిగాయి. వెంటనే అప్రమత్తమైన జీహెచ్ఎంసీ సిబ్బంది రోడ్లపై నిలిచిన వరద నీటిని తొలగించే చర్యలు చేపట్టారు. భారీ వర్షానికి వాహనదారుల, పాదచారులు ఇబ్బంది పడ్డారు.కాగా.. తెలంగాణ రాష్ట్రంలో రాగల మూడు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ రోజు రాత్రికి కూడా నగరంలో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు హెచ్చరించింది. కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించింది. గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది.



శుక్రవారం 07, జూన్ 2024



ముగిసిన కోడ్.. ఇయ్యాల్టి నుంచి ప్రజావాణి రీ ఓపెన్ 2లో



పేదలకు రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం.. 'ఆరోగ్యశ్రీ' అమలుపై మంత్రి తుమ్మల కీలక ప్రకటన 2లో



రేపు కాదు.. ఎల్లుండే.... మారిన మోదీ ప్రమాణ స్వీకారం తేదీ 2లో



ఎగ్జిట్ పోల్స్? పేరుతో భారీ స్కామ్..మోదీ, షాపై దర్యాప్తు చేయాల్సిందే: రాహుల్ 3లో






ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

శుక్రవారం 07, జూన్ 2024



## ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కౌంటింగ్‌లో ట్విస్ట్.. ఓట్ల లెక్కింపును బాయ్‌కాట్ చేసిన బీఆర్ఎస్




**ఇయ్యాల్టి న్యూస్, నల్గొండ, జూన్ 6:** వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రులు ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కౌంటింగ్‌లో ట్విస్ట్ చోటుచేసుకుంది. కౌంటింగ్ ప్రక్రియపై బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ పారదర్శకంగా జరగడం లేదని బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు, తనకు లీడ్‌లో చాలా వ్యత్యాసం వస్తుందని ఆరోపించారు. అదేవిధంగా కౌంటింగ్ ప్రక్రియలో అక్రమాలు కూడా జరుగుతున్నాయని అన్నారు. ఏజెంట్ల సంతకాలు లేకుండానే ఫలితాలు ప్రకటిస్తున్నారని, ఇదేంటని ప్రశ్నిస్తే పోలీసులతో కలిసి బెదిరిస్తున్నారని తెలిపారు. కౌంటింగ్ హాళ్లలో ఫలితాలను తారుమారు చేసే కుట్ర జరుగుతోందని, హాల్-4లో మేము 539 ఓట్ల మెజారిటీతో బీఆర్ఎస్ ఉంటే అంతా గోల్ మాల్ చేశారని ఆరోపించారు. రిటర్నింగ్ అధికారి పూర్తిగా ఏకపక్షంగా వ్యవహరిస్తూ ఫలితాలను ప్రకటిస్తున్నారని అందుకే కౌంటింగ్‌ను తాము బహిష్కరిస్తున్నామని రాకేష్‌రెడ్డి తెలిపారు. కౌంటింగ్ జరిగిన తీరుపై త్వరలోనే ఈసీకి ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు.

కాగా, తాజా సమాచారం ప్రకారం.. మూడో రౌండ్లో తీన్మార్ మల్లన్న 3 వేల పైచిలుకు ఓట్ల ఆధిక్యత సాధించగా.. మొత్తం మూడు రౌండ్లు కలిపి 17 వేల ఆధిక్యంలో తీన్మార్ మల్లన్న కొనసాగుతున్నట్లుగా సమాచారం.

## చంద్రబాబుకు సీఎం రేవంత్‌రెడ్డి ఫోన్.. ఏం మాట్లాడారంటే..?





**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 6:** ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో ఘన విజయం సాధించి మరోసారి సీఎంగా బాధ్యతలు చేపట్టబోతున్న చంద్రబాబు నాయుడుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోన్ చేసి అభినందనలు తెలిపారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గంపై మంత్రి సీతక్క, ఎంపీ బలరాంనాయక్ తదితరులతో కలిసి సమీక్ష జరుగుతుండగా ఏపీలో టీడీపీ విజయం ప్రస్తావన రాగానే చంద్రబాబు నాయుడుకు రేవంత్ రెడ్డి ఫోన్ చేసి మాట్లాడారు. చంద్రబాబు నాయుడుకి అభినందనలు తెలిపిన రేవంత్ రెడ్డి, రెండు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు కొనసాగాలని ఆకాంక్షించారు. విభజన చట్టానికి సంబంధించిన పెండింగ్ అంశాలను సహృద్భావ వాతావరణంలో పరిష్కరించుకునేందుకు సహకరించాలని చంద్రబాబు నాయుడును సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఆహ్వానిస్తే వెళ్తా.. ఏపీలో తెలుగుదేశం విజయంపై స్పందించిన సీఎం రేవంత్‌రెడ్డి నిన్న మీడియా సమావేశంలో కూడా స్పందించారు. టీడీపీ అధినేత చంద్రబాబు సీఎం ప్రమాణస్వీకారానికి ఆహ్వానిస్తే తమ పార్టీ నేతలతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. ఏపీలో ఘనవిజయం సాధించిన మహా కూటమికి ఆయన అభినందనలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్?తో ఉన్న సమస్యలను సామరస్యంగానే పరిష్కరించుకుంటామని రేవంత్?రెడ్డి అన్నారు. విభజన చట్టం మేరకు మిగతా ఆస్తి, నీటి పంపకాల గురించి ఏపీతో చర్చించి పరిష్కరించుకుంటామని వివరించారు. రాష్ట్ర అభివృద్ధి, అభ్యున్నతి కోసం ఎవరితోనైనా చర్చించడానికి సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు. సమావేశంలో కాంగ్రెస్? పోటీ చేసిన ఎంపీ స్థానాలపై ప్రశ్నించగా పార్టీ సూచనల మేరకే తాను నడుచుకుంటానని, ఓటమి ఒకరి ఖాతాలో గెలుపు తన ఖాతాలో వేసుకునే వ్యక్తిని కాదని పేర్కొన్నారు.

## రేపే చేప ప్రసాదం పంపిణీ..నాంపల్లి మైదానంలో విస్తృత ఏర్పాట్లు



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 6:** హైదరాబాద్‌లో చేపమందు ప్రసాదం అందించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఆస్తమాతో సహా శ్వాస సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారికి ఈ చేప మందు చాలా సంవత్సరాలుగా ఉచితంగా పంపిణీ చేయబడుతుంది. అందులో భాగంగా ఈ ఏడాది కూడా చేప ప్రసాదం అందించనున్నారు. అయితే.. మృగశిరకార్తె ప్రారంభం కానున్నందున రేపు 8వ తేదీ నుంచి నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేపల ప్రసాదం పంపిణీ చేయనున్నారు. బత్తిన కుటుంబీకుల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తారు. ఈ ఏడాది కూడా చేపమందు అందించనున్నందున అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ చేపమందు ఆస్తమా రోగులకు దివ్య ఔషధంలా పనిచేస్తుందన్న ప్రచారం నేపథ్యంలో తెలుగు రాష్ట్రాలు%తో%మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున జనం పోటెత్తారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో కౌంటర్లు ఏర్పాటు చేసి సీక్వెన్షియల్ ఆర్డర్‌లో ఈ మందును అందజేస్తారు. మృగశిరకార్తె రోజున అందించే ఈ చేపమందు ప్రసాదం కోసం ముందురోజు రాత్రి వచ్చి క్యూలో వేచి ఉంటారు. అందుకు అనుగుణంగా అధికారులు లైట్లు, బారికేడ్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. బత్తిన కుటుంబం కొన్ని దశాబ్దాలుగా ఈ చేప మందును ఉచితంగా అందజేస్తోంది. బత్తిన శంకర్‌గౌడ్ తమ తాతగారికి ఈ మందు తయారు చేసే విధానాన్ని ఓ సాధువు నేర్పించి ఉచితంగా ఇస్తే కుటుంబానికి మేలు జరుగుతుందని, అప్పటి నుంచి ఈ చేప ప్రసాదం ఇస్తున్నామన్నారు. హరినాథ్ గౌడ్ ఇటీవల మృతి చెందినప్పటికీ%తో% ఈ ఏడాది ఆయన కుటుంబ సభ్యులు చేపమందు పంపిణీ చేయనున్నారు. కాగా.. చేప ప్రసాదం కోసం ఏటా వేలాది మంది వస్తుంటారు.

## ముగిసిన కోడ్.. ఇయ్యాల్టి నుంచి ప్రజావాణి రీ ఓపెన్



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 6:** ఇయ్యాల్టి నుంచి ప్రజావాణి రీ ఓపెన్ కానుంది . లోక్ సభ ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ వల్ల తాత్కాలిక వాయిదా పడింది. అయితే.. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ముగిసినందున తిరిగి ప్రారంభించనున్నారు. ఈ విషయాన్ని ప్రజావాణి ఇంచార్జీ, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి వెల్లడించారు. ప్రజావాణి అర్జీల స్వీకరణ కార్యక్రమం శుక్రవారం నుంచి పునః ప్రారంభం కానున్నట్లు ప్రజావాణి ఇంచార్జీ, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి తెలిపారు. దేశ వ్యాప్తంగా లోక్ సభ ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందు వల్ల ప్రజావాణి అర్జీల కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా పడిందని చిన్నారెడ్డి పేర్కొన్నారు. లోక్ సభ ఎన్నికల కోడ్ ముగిసిన నేపథ్యంలో ప్రజావాణి అర్జీల స్వీకరణ కార్యక్రమం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో ప్రతి వారం మంగళ, శుక్ర వారాల్లో కొనసాగుతుందని చిన్నారెడ్డి వివరించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రజలు తమ సమస్యలను అర్జీల ద్వారా ప్రజావాణిలో అందజేయాలని చిన్నారెడ్డి కోరారు. ప్రజావాణి స్టేట్ నోడల్ ఆఫీసర్ గా రాష్ట్ర మున్సిపల్ డైరెక్టర్ దివ్య వ్యవహరిస్తున్నారు.

## రాష్ట్ర ప్రజలకు పొంగులేటి గుడ్ న్యూస్.. అర్హులైన వారికి ఆ స్కీమ్



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 6:** గృహ జ్యోతి పథకానికి దరఖాస్తు చేసుకున్న వారికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శుభవార్త చెప్పారు. అర్హులైన వారికి గృహజ్యోతి స్కీమ్ కింద సున్నాబిల్లులు జారీకి నిర్ణయం తీసుకున్నామన్నారు. ఈ మేరకు గురువారం ట్వీట్ చేసిన ఆయన కోడ్ ముగియడంతో తిరిగి ప్రతి ఒక్కరికి సంక్షేమం అంటూ క్యాప్షన్ ఇచ్చారు. 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగదారులకు సున్నా బిల్లులను ప్రభుత్వం జారీ చేస్తుందని, ప్రజా ప్రభుత్వం అర్హులైన అందరికీ సంక్షేమం అందించనుందని పేర్కొన్నారు. కాగా ఇంటి అవసరాల నిమిత్తం 200 యూనిట్లకంటే తక్కువ కరెంటు వాడుకునే వారికి ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందిస్తోంది. ఈ స్కీమ్ ను రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఫిబ్రవరి 27న సీఎం ప్రారంభించగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా, రంగారెడ్డి జిల్లాల్లో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్, సార్వత్రిక ఎన్నికల కోడ్ కారణంగా ఈ స్కీమ్ అమలు కాలేదు. గురువారం కోడ్ ముగియడంతో సున్నా బిల్లులు జారీ చేస్తామని మంత్రి ప్రకటించారు.

## తెలంగాణ ప్రజలకు గుండె చప్పుడై బీజేపీ పనిచేస్తుంది.. కిషన్ రెడ్డి



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ , జూన్ 6:** బీజేపీ తెలంగాణ ప్రజలకు గుండె చప్పుడై ప్రజల కోసం పనిచేస్తుందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఈ ఎన్నికల ఫలితాలు తెలంగాణలో బీజేపీ ఎదుగుదలకు ఆరంభం మాత్రమే అన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ తమ ఉనికిని కోల్పోయిందన్నారు. బీఆర్ఎస్ 14 చోట్ల 3వ స్థానానికే పరిమితమైందని తెలిపారు. 8 చోట్ల డిపాజిట్లు కోల్పోయిందన్నారు. ఖమ్మం, మహబూబాబాద్ తప్ప మిగిలిన చోట్ల మూడో, నాలుగో స్థానానికి పడిపోయిందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ స్థానాలు గెలిచిన చోట్ల కూడా ఈసారి ఓట్లు తగ్గాయన్నారు. ఆయా స్థానాల్లో బీజేపీ పుంజుకుందన్నారు. విద్యావంతులు, కవులు, ఉద్యమకారుల ఆకాంక్ష కూడా ఇదే అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో మేం 8 చోట్ల గెలిచామన్నారు. మరో 6 చోట్ల రెండో బలమైన ప్రత్యామ్నాంగా నిలిచామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లా మహబూబ్‌నగర్‌లో మా పార్టీ అభ్యర్థి డీకే అరుణ గెలిచారని అన్నారు.రేవంత్ రెడ్డి సామ, భేద, దాన, దండోపాయాలు ప్రయోగించినా.. మా అభ్యర్థిపై అసభ్య పదజాల ప్రయోగించినా.. బీజేపీ కార్యకర్తలను బెదిరించినా.. ప్రజలు బీజేపీకే పట్టం గట్టారని తెలిపారు. గతంలో రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహించిన.. మల్కాజ్‌గిరిలో మా..ఈటెల గారు దాదాపు 3.5 లక్షల మెజారిటీతో గెలిచారని పేర్కొన్నారు. కాంగ్రెస్ తొండి అట ఆడిందని, బీజేపీ పై తప్పుడు ప్రచారాలు చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ముసుగులో మజ్లిస్ పార్టీ సికింద్రాబాద్ లో పోటీ చేసిందన్నారు. నాంపల్లి నియోజకవర్గాన్ని గమనిస్తే.. ఈ విషయం స్పష్టమవుతుందన్నారు. తెలంగాణలో బీజేపీ రాజకీయ ప్రత్యామ్నాయంగా

## పేదలకు రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం..

### ‘ఆరోగ్యశ్రీ’ అమలుపై మంత్రి తుమ్మల కీలక ప్రకటన



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 6:** ఆరోగ్యశ్రీ పథకం కింద తెలంగాణలోని పేదలకు ఉచిత వైద్యం అందిస్తున్న విషయం తెలిసిందే. గతంలో వైద్యసాయం పరిమితి రూ. 5 లక్షల వరకు ఉండగా.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పరిమితిని రూ. 10 లక్షలకు పెంచింది. తాజాగా.. పథకం అమలుపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక ప్రకటన చేశారు. తెల్లరేషన్ కార్డుతో సంబంధం లేకుండా అందరికీ ఆరోగ్యశ్రీ పథకం వర్తింపజేస్తామని చెప్పారు. రాష్ట్రంలోని 88 లక్షల ఇళ్లకు 1.25 కోట్ల రేషన్ కార్డులు ఉన్నాయన్నారు. సంక్షేమ పథకాలు అసలైన పేదలకు అందేలా చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు.ఇక రైతుబంధు పథకాన్ని ఎన్ని ఎకరాలలోపు ఉన్న రైతులకు వర్తింపజేయాలనే అంశంపై మంత్రి వర్గం, రైతు సంఘాలతో పూర్తిస్థాయిలో చర్చిస్తామని తుమ్మల వెల్లడించారు. గత ప్రభుత్వంలో రియల్‌ఎస్టేట్ భూములు, గుట్టలు, కొండలు, పెద్ద రైతులకే రూ.25 వేల కోట్ల రైతుబంధు సొమ్ము వెళ్లిందని విమర్శించారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర దక్కేలా చూస్తామన్నారు. గవర్నమెంట్ స్కూల్స్, కాలేజీలను కార్పొరేట్‌కు దీటుగా తీర్చిదిద్దుతామన్నారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో పూర్తిస్థాయి వసతులు కల్పిస్తామని వెల్లడించారు.

## టీడీపీ దాడులతో ఏపీలో భయానక వాతావరణం: వైఎస్ జగన్



**ఇయ్యాల్టి న్యూస్, ఏపీ , జూన్ 6:** తెలుగుదేశం పార్టీ దాడులతో రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత భయానక వాతావరణం నెలకొందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం ఏర్పాటుకాకముందే టీడీపీ మూకలు స్వైరవిహారం చేస్తున్నాయన్నారు. ఈ మేరకు గురువారం ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ‘రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ దాడులతో అత్యంత భయానక వాతావరణం నెలకొంది. ప్రభుత్వం ఏర్పాటుకాకముందే టీడీపీ మూకలు స్వైరవిహారం చేస్తున్నాయి. ఎక్కడికక్కడ గ్రామ సచివాలయాలు, ఆర్బీకేల్లాంటి ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులను ధ్వంసం చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీకి చెందిన నాయకులు, కార్యకర్తలకు రక్షణ లేకుండా పోయింది. అధికారపార్టీ ఒత్తిళ్లతో పోలీసు వ్యవస్థ నిస్తేజంగా మారిపోయింది. వెరసి ఐదేళ్లుగా పటిష్టంగా ఉన్న శాంతి భద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయి. రాష్ట్ర గవర్నర్ వెంటనే జోక్యం చేసుకుని పచ్చమూకల అరాచకాలను అడ్డుకోవాలని, ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు, ప్రభుత్వ ఆస్తులకు రక్షణగా నిలవాలని విజ్ఞప్తి చేస్తున్నాం. టీడీపీ దాడుల కారణంగా నష్టపోయిన ప్రతి కార్యకర్తకూ, సోషల్ మీడియా సైనికులకు తోడుగా ఉంటాం’ అని జగన్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

## టీడీఎల్పీ మీటింగ్‌కు డేట్ ఫిక్స్, ఆ మర్నాడే సీఎంగా చంద్రబాబు ప్రమాణం



**ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, జూన్ 6:** తెలుగు దేశం పార్టీ శాసనసభాపక్ష సమావేశానికి ముహూర్తం ఖరారైంది. ఈ నెల 11న టీడీఎల్పీ సమావేశం జరుగుతుందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, తాజాగా ఎమ్మెల్యేగా ఎన్నికైన నేత గోరంట్ల బుచ్చయ్య చౌదరి వెల్లడించారు. టీడీఎల్పీ సమావేశంలో చంద్రబాబుని శాసనసభాపక్ష నేతగా ఎన్నుకుంటామని చెప్పారు. ఆ నివేదికను గవర్నర్ కు పంపుతామని చెప్పారు. ఏపీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం మర్నాడు జూన్ 12న ఉంటుందని అన్నారు. చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధాని మోదీ సహా వివిధ పార్టీల అధినేతల్ని ఆహ్వానిస్తున్నట్లు బుచ్చయ్య చౌదరి చెప్పారు. ఇటు చంద్రబాబు ప్రధాని మోదీ ప్రమాణ స్వీకారానికి హాజరవుతారని చెప్పారు. ఇంకా ఒడిశా ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి కూడా చంద్రబాబు వెళ్తారని బుచ్చయ్య చౌదరి వెల్లడించారు.

https://epaper.eyyaltynews.com/

జనరల్ న్యూస్ శుక్రవారం 07, జూన్ 2024




# భారీ పతనం నుంచి కోలుకున్న స్టాక్ మార్కెట్లు..



**ఇయ్యాల్టి న్యూస్, బిజినెస్, జూన్ 6:** దేశంలో పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తర్వాత స్టాక్ మార్కెట్ భారీ పతనం నుంచి కోలుకున్నాయి. సెన్సెక్స్ 692, నిఫ్టీ 201 పాయింట్లు పెరిగాయి. ఈ వారంలో షేర్ మార్కెట్ రెండు సార్లు రికార్డులు సృష్టించింది. సోమవారం రోజున మార్కెట్ సూచీలు ఆల్ టైమ్ హై వద్ద ముగిశాయి. మంగళవారం రోజున మార్కెట్‌లో భారీ క్షీణత కనిపించింది. మార్కెట్ ఒడిదుడుకులకు ఎన్నికల ఫలితాలే కారణం. బుధ, గురువారాల సెషన్లలో స్టాక్ మార్కెట్ పురోగమనం వైపు కొనసాగింది. కాగా.. భారీ పతనం నుంచి కొంతమేర మార్కెట్ కోలుకుంది. గురువారం బిఎస్ఇ సెన్సెక్స్ 692.2 పాయింట్లు లేదా 0.93 శాతం లాభంతో 775,074.51 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 201.05 పాయింట్లు (0.89%) పెరిగి 22,821.40 పాయింట్ల వద్ద ముగిసింది.

## ఆ దేశాలకు ఆయుధాలు సరఫరా చేస్తాం: పుతిన్ వార్నింగ్




**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 6:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వార్నింగ్ ఇచ్చారు. పశ్చిమ దేశాలను టార్గెట్ చేయాలనుకుంటున్న దేశాలకు ఆయుధాలు సరఫరా చేయనున్నట్లు ఆయన చెప్పారు. పశ్చిమ దేశాలు ఉక్రెయిన్‌కు ఆయుధాలు ఇవ్వడాన్ని ఆయన తప్పుపట్టారు. సుదీర్ఘ దూరం ప్రయాణించే ఆయుధాలను ఉక్రెయిన్‌కు సరఫరా చేస్తున్న అమెరికాను ఉద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యాపై దాడికి ఆయుధాలు ఇవ్వడం వల్ల సమస్యలు తీవ్రతరం అవుతాయన్నారు. వార్ జోన్‌కు ఆయుధాలు పంపడం వీలవుతుందని అనుకున్నప్పుడు.. అలాగే తాము కూడా సున్నితమైన దేశాలకు ఆయుధాలను సరఫరా చేస్తామని పుతిన్ అన్నారు. పశ్చిమ దేశాలు ఆయుధాలు సరఫరా చేస్తే, ఆ దేశాలను టార్గెట్ చేయాలనుకుంటున్న ఇతర దేశాలకు తాము కూడా ఆయుధాలను ఇవ్వనున్నట్లు చెప్పారు. అయితే ఏ దేశాలకు ఆయుధాలను ఇచ్చేందుకు ఆసక్తిగా ఉన్న విషయాన్ని ఆయన వెల్లడించలేదు. జర్మనీ తయారు చేసిన లాంగ్ రేంజ్ ఆయుధాలతో ఉక్రెయిన్ దాడులకు పాల్పడుతోందని, రష్యాపై దాడికి మిస్సైళ్లు పంపడం వల్ల, రష్యా-జర్మనీ మధ్య సంబంధాలను బలహీనపరుస్తుందని పుతిన్ పేర్కొన్నారు.

## రేపు కాదు.. ఎల్లుండే....మారిన మోదీ ప్రమాణ స్వీకారం తేదీ



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ , జూన్ 6:** నరేంద్ర మోదీ మూడోసారి ప్రధానిగా జూన్ 9న ప్రమాణ స్వీకారం చేస్తారని తెలుస్తున్నది. తొలుత జూన్ 8న శనివారం మోదీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని మీడియాలో వార్తలు వచ్చాయి. అయితే ఆదివారం సాయంత్రం 6 గంటలకు మోదీ ప్రమాణ స్వీకార కార్యక్రమం మారినట్లు సమాచారం. దేశంలో నెహ్రూ తర్వాత వరుసగా మూడోసారి ప్రధాని పదవిని మోదీ చేపట్టనున్నారు. కాగా, మోదీ ప్రమాణ స్వీకార మహోత్సవానికి విదేశీ నేతలను కూడా ఆహ్వానించారు. దక్షిణాసియా అగ్రనేతలకు ఆహ్వానం అందిస్తున్నట్లు తెలుస్తున్నది. బంగ్లాదేశ్, శ్రీలంక, భూటాన్, నేపాల్, మారిషస్ దేశాధినేతలకు ఇప్పటికే ఆహ్వానాలు వెళ్లినట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే, బంగ్లాదేశ్ ప్రధాన మంత్రి షేక్ హసీనా ఇప్పటికే మోదీ ఆహ్వానాన్ని అంగీకరించినట్లు సమాచారం.

## ఓ వైపు ఎంపీ సీరియస్ స్పీచ్... వెనకున్న ఆరేళ్ల కుమారుడు ఏం చేస్తున్నాడంటే...?



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 6:** యూఎస్ హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌లో జరిగిన ఓ సంఘటన వైరల్ గా మారింది. ఇంటర్నెట్‌లో చాలా మంది హృదయాలను గెలుచుకుంది. ఇటీవల, యూఎస్ కాంగ్రెస్ సభ్యుడు, టేనస్సీ ప్రతినిధి జాన్ రోస్ సీరియస్ గా ప్రసంగిస్తున్నారు. వెనకున్న అతని 6 ఏళ్ల కుమారుడు చేసిన పనికి చాలా మంది నవ్వుకున్నారు. ఈ వీడియో కాస్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వాస్తవానికి.. మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవలి నేరారోపణలకు వ్యతిరేకంగా రోజ్ మాట్లాడుతున్నారు. ఎక్స్‌లో అప్‌లోడ్ చేసిన వీడియో చేసే వరకు వెనక తన కొడుకు కెమెరాకు వినోదం పంచుతున్నాడని ఆయనకు తెలియలేదు. జాన్ రోస్ స్పీచ్ ఇస్తున్నప్పుడు కుమారుడైన గ్రైని కెమెరాను చూసి నవ్వడం ప్రారంభించాడు. ఆపై తన నాలుకను చాపడం ద్వారా వింత వంకర ముఖాలను ప్రదర్శించాడు. తన కళ్ళు తిప్పడం వీడియోలో చూడొచ్చు. చివరికి బాలుడు తన చేష్టలతో విసిగిపోయి.. మెత్తని బొమ్మతో ఆడుకోవడం ప్రారంభించాడు. జాన్ రోస్ ఈ వీడియోను షేర్ చేశారు. "ఇది నా కొడుకు గ్రైని తన తమ్ముడిని నవ్వించడం కోసం చేసింది " అని క్యాప్షన్ ఉంది. ఆ పిల్లాడి ఆటతీరు చాలా మంది ముఖాల్లో చిరునవ్వు తెప్పించింది. ఈ వీడియో చూసిన తర్వాత జాన్ రోజ్ స్వయంగా నవ్వి ఉంటారు. ఈ వీడియో సోషల్ మీడియాలో త్వరగా ప్రజాదరణ పొందింది. గ్రై అమాయకత్వంపై వినియోగదారులు చాలా ప్రేమను కురిపించారు. ఈ వీడియో 6 లక్షల 50 వేల కంటే ఎక్కువ మంది వీక్షించారు. వీక్షణల సంఖ్య నిరంతరం పెరుగుతోంది. చాలా మంది పిల్లవాడిని చాలా క్యూట్ అని కామెంట్స్ చేశారు. అలాగే కొందరు అతని హాస్యాన్ని మెచ్చుకున్నారు.

## గాజా స్కూల్‌పై అటాక్.. 35 మంది మృతి



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 6:** గాజాలో దారుణం జరిగింది. ఓ స్కూల్‌పై ఇజ్రాయిల్ వైమానిక దాడి చేసింది. సెంట్రల్ గాజాలో ఉన్న యూఎన్ సంబంధిత స్కూల్‌పై జరిగిన అటాక్‌లో 35 మంది మరణించినట్లు అధికారులు చెప్పారు. నుసేరత్ శరణార్థి క్యాంపులో ఉన్న స్కూల్ టాప్ ఫ్లోర్‌పై ఇజ్రాయిల్ యుద్ధ విమానాలు రెండు మిస్సైళ్లతో అటాక్ చేశాయి. స్కూల్ కాంపౌండ్‌లో ఉన్న హమాస్ కేంద్రంపై దాడి చేసినట్లు ఇజ్రాయిల్ మిలిటరీ పేర్కొన్నది. ఇజ్రాయిల్ హీనమైన నేరాలకు పాల్పడుతున్నట్లు హమాస్ మీడియా పేర్కొన్నది. దాడిలో గాయపడ్డవారిని అంబులెన్సుల్లో రెస్క్యూ బృందాలు తరలిస్తున్నాయి. క్లాస్‌రూమ్‌లు ధ్వంసం అయ్యాయి. మృతదేహాలు చెల్లాచెదురుగా పడి ఉన్న వీడియోలు కూడా వైరల్ అవుతున్నాయి.

## రేపు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూన్ 6:** లోక్‌సభ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం కాబోతోంది. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన రేపు 8న ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో ఈ సమావేశం జరగనుంది. ఉదయం 11:30 గంటలకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించనుంది. లోక్‌సభ ఎన్నికల తర్వాత సీడబ్ల్యూసీ తొలిసారి సమావేశం కానుండటంతో ఆసక్తి నెలకొంది. ఈ సమావేశంలో ఎన్నికల ఫలితాలపై ఆత్మపరిశీలన, అనుసరించాల్సిన విధివిధానాలపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. మరికొన్ని రోజుల్లో కేంద్రంలో కొత్త ప్రభుత్వం కొలువుతీరబోతోంది.

## కొత్త ఎంపీల్లో 105 మంది చదివింది... ఇంటర్ లోపేనట



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ , జూన్ 6:** మంగళవారం వెలువడిన లోక్‌సభ ఎన్నికల ఫలితాలలో గెలిచిన ఎంపీల విద్యార్హత వివరాలను ఏడీఆర్ (అసోసియేషన్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్) రిపోర్ట్ వెల్లడించింది. మొత్తం 543 మంది ఎంపీలు లోక్‌సభలో అడుగుపెట్టనుండగా.. అందులో 19 శాతం (105) మంది 5వ తరగతి నుంచి 12వ తరగతి వరకు మాత్రమే చదివారని నివేదిక తెలిపింది. ఇద్దరు 5వ తరగతి వరకు, నలుగురు 8వ తరగతి వరకు, 34 మంది 10వ తరగతి వరకు, 25 మంది 12వ తరగతి వరకు చదువుకున్నారని తెలిపింది. ఇక 420 మంది (77 శాతం) గ్రాడ్యుయేషన్ లేదా అంతకంటే ఎక్కువ చదువుకున్నారని పేర్కొంది. నూతన ఎంపీల్లో 17 మంది డిప్లొమా చేశారని, ఒక ఎంపీకి అక్షరాస్యులు మాత్రమేనని ఏడీఆర్ రిపోర్ట్ వివరించింది. కాగా లోక్‌సభ ఎన్నికలలో మొత్తం 121 మంది నిరక్షరాస్యులు పోటీ చేయగా వారందరూ ఓటమి పాలయ్యారు. కాగా పీఆర్ఎస్ అనే మేధో సంస్థ లెజిస్లేటివ్ రీసెర్చ్ రిపోర్ట్ ప్రకారం.. కొత్తగా గెలిచిన ఎంపీలకు వ్యవసాయం, సామాజిక సేవ సాధారణ వృత్తులుగా ఉన్నాయని విశ్లేషించింది. ముఖ్యంగా ఛత్తీస్‌గఢ్ ఎంపీల్లో 91 శాతం, మధ్యప్రదేశ్ ఎంపీల్లో 72 శాతం, గుజరాత్ నుంచి గెలిచిన ఎంపీల్లో 65 శాతం మందికి వారి వృత్తుల్లో వ్యవసాయం ఒకటిగా ఉందని రిపోర్ట్ పేర్కొంది. ఇక ఎంపీలలో 7 శాతం మంది లాయర్లు, 4 శాతం మంది వైద్యులు ఉన్నారని వివరించింది.

## ఇకపై "ఎక్స్" లో అధికారికంగా .... పోర్న్ వీడియోలు ?



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 6:** ఎలోన్ మస్క్ కి చెందిన సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ "ఎక్స్ " (గతంలో ట్విటర్) అధికారికంగా దాని కంటెంట్ విధానాలలో మార్పును ప్రకటించింది. కొత్త నిబంధనల ప్రకారం అశ్లీల వీడియోలు పోస్టు చేసేందుకు అనుమతించింది. కంటెంట్‌కు ప్లాట్‌ఫారమ్ విధానంలో గణనీయమైన మార్పును సూచిస్తుంది. కొత్త నిబంధనలకు అనుగుణంగా వినియోగదారులు ఆ స్వభావం నిర్దిష్ట ఫోటోలు, వీడియోలను అప్‌లోడ్ చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇతర సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు, ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్, నగ్నత్వాన్ని ప్రచారం చేస్తున్నాయని ఎలోన్ మస్క్ స్వయంగా ఆరోపిస్తున్నారు. ఈ మేరకు ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. కొత్త 'పోర్న్ పాలసీ' ప్రకారం.. చట్టపరమైన సమ్మతికి సంబంధించిన ప్లాట్‌ఫారమ్ మార్గదర్శకాలకు కట్టుబడి ఉంటే, వినియోగదారులకు స్పష్టమైన అడల్ట్ వీడియోలు, సమాచారాన్ని పోస్ట్ చేయడానికి, షేర్ చేయడానికి అనుమతి ఉంటుంది. "స్వేచ్ఛా వ్యక్తీకరణ ప్రాముఖ్యతను మేము విశ్వసిస్తాము. వినియోగదారులను విస్తృత శ్రేణి కంటెంట్‌ను భాగస్వామ్యం చేయడానికి అనుమతిస్తాము. అయితే, మొత్తం కంటెంట్ మా కమ్యూనిటీ మార్గదర్శకాలు, చట్టపరమైన ప్రమాణాలను గౌరవించేలా చూసుకోవడానికి కట్టుబడి ఉన్నాము." అశ్లీల కంటెంట్‌ని ఫిల్టర్ చేయడానికి, నిర్వహించడానికి పటిష్టమైన చర్యలు ఉంటాయి" అని ఎక్స్ వినియోగదారులకు హామీ ఇచ్చింది. వీటిలో వయస్సు ధృవీకరణ ప్రక్రియలు, కంటెంట్ హెచ్చరికలు, ఏకాభిప్రాయం లేని చట్టవిరుద్ధమైన అంశాలకు వ్యతిరేకంగా నిబంధనలను కఠినంగా అమలు చేయడం వంటివి ఉన్నాయి.

## ఎగ్జిట్ పోల్స్? పేరుతో భారీ స్కామ్..మోదీ, షాపై దర్యాప్తు చేయాల్సిందే: రాహుల్



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూన్ 6:** ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్?షాతోపాటు దేశంలో ఎగ్జిట్ పోల్స్ నిర్వహించిన వారిపై దర్యాప్తు చేపట్టాలని కాంగ్రెస్? అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. బీజేపీకి చెందిన ఉన్నత స్థాయి వ్యక్తులు స్టాక్ మార్కెట్ స్కామ్?కు పాల్పడ్డారని ఆరోపణలు చేశారు. అసలు మోదీ, అమిత్ షా పెట్టుబడి సలహా ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. ఎన్నికల వేళ ప్రధాని, హోంమంత్రి స్టాక్ మార్కెట్?పై వ్యాఖ్యానించడాన్ని తొలిసారి చూసినట్లు తెలిపారు. ఎగ్జిట్ పోల్స్ తప్పు అని బీజేపీ నేతలకు ముందే తెలుసని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఫేక్ ఎగ్జిట్ పోల్స్ తర్వాత స్టాక్ మార్కెట్లు దూసుకెళ్లాయని, ఆ తర్వాత జూన్ 4వ తేదీన కుప్పకూలాయని అన్నారు. అతిపెద్ద స్టాక్ మార్కెట్ కుంభకోణంపై జేపీసీ విచారణ కోరుతున్నట్లు తెలిపారు.

## టీడీపీ, జేడీయూకి కేటాయించేది ఆ శాఖలే..!

### నడ్డా నివాసంలో బీజేపీ అగ్రనేతల భేటీ..!



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూన్ 6:** లోక్‌సభ ఎన్నికల్లో 240 సీట్ల సాధించిన భారతీయ జనతా పార్టీ సొంతంగా మేజిక్ ఫిగర్ దాటకపోవడంతో.. మిత్రపక్షాలతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతోంది. ఎన్డీయే పక్షాలను ప్రభుత్వంలో భాగం చేసే క్రమంలో ఏ పార్టీకి ఎన్ని మంత్రి పదవులు ఇవ్వాలి.. ఏయే శాఖలు కేటాయించాలనే దానిపై కసరత్తు జరుగుతోంది. నేడు ఢిల్లీలో కీలక సమావేశాలు నిర్వహిస్తోంది బీజేపీ. ఉదయం బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం కానున్నారు బీజేపీ పెద్దలు. ఆ తర్వాత బీజేపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం అనంతరం ఎన్డీయే ఎంపీలతో మీటింగ్ జరగనుంది. ఇప్పటికే ఎన్డీయే కూటమి నాయకుడిగా ఏకగ్రీవంగా మోడీని ఎంపిక చేశారు. దీనికి చంద్రబాబు నాయుడు, నితీశ్ కుమార్ తోపాటు 23 పార్టీలు మద్దతు ఇచ్చాయి. ఇక రాష్ట్రపతిని కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించమని ఎన్డీయే భాగస్వామ్య పక్షాల నేతలు కోరనున్నారు. మరోవైపు కూటమిని విస్తరించే అంశంపైనా బీజేపీ స్పెషల్ ఫోకస్ పెట్టింది. దేశవ్యాప్తంగా గెలిచిన స్వతంత్ర ఎంపీలతో పాటు తటస్థ పార్టీలను ఎన్డీయే కూటమిలోకి ఆహ్వానించే ప్రయత్నాల్లో ఉంది బీజేపీ అగ్రనాయకత్వం. అమిత్ షా తోపాటు రాజ్‌నాథ్‌సింగ్‌కి ఈ బాధ్యతలు అప్పగించింది బీజేపీ.

Local 2 GlobaL
ఇయ్యాల్టి NEWS
https://epaper.eyyaltynews.com/

# సినీ నటి హేమకు బిగ్ షాక్.. మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ నుండి సస్పెండ్



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 6: టాలీవుడ్ నటి హేమకు మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా) గట్టి షాకిచ్చింది. మా అసోసియేషన్ నుంచి ఆమెను సస్పెండ్ చేసింది. నోటీసులు ఇచ్చినా స్పందించకపోవడంతో అసోసియేషన్ నుంచి ఆమెను సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకుంది.గత నెల 20న బెంగళూరులోని ఓ ఫామ్‌హౌస్‌లో జరిగిన రేవ్ పార్టీలో సినీ నటి హేమ దొరికిపోయింది. వైద్య పరీక్షల్లోనూ ఆమె పాజిటివ్‌గా తేలింది. దీంతో ఇటీవల ఆమెను బెంగళూరు పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం ఆమెను న్యాయస్థానం ఎదుట హాజరు పరచగా జూన్ 14వరకు జ్యుడీషియల్ కస్టడీ విధించారు. ఈ క్రమంలో ఆమెపై చర్యలు తీసుకోవాలని మా లోని పలువురు సభ్యులు డిమాండ్ చేశారు. మా ప్రెసిడెంట్ మంచు విష్ణు ఈ విషయంపై ఆచితూచి వ్యవహరించారు. హేమను సస్పెండ్ చేయాడానికి సభ్యుల అభిప్రాయాలు కోరుతూ బుధవారం మా అసోసియేషన్ గ్రూప్‌లో విష్ణు మెసేజ్ పెట్టారు. అధిక శాతం మంది సభ్యులు సస్పెండ్ చేయాలని రిప్లయ్‌లు ఇచ్చినట్లుగా తెలుస్తోంది. ఈ క్రమంలో మా అసోసియేషన్ నుంచి హేమను సస్పెండ్ చేశారు. ఆమెకు క్లీన్‌చిట్ వచ్చేంత వరకు సస్పెండ్ కొనసాగనుంది.

**చూసి మురవ్వాలే**






## వైట్ లెహంగాలో..
## గ్రాండ్‌గా కనిపిస్తూ శ్రీముఖి స్టైల్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 6:యాంకర్ శ్రీముఖి తన లేటెస్ట్ ఫోటోలను ఇన్?స్టాలో షేర్ చేసింది. వైట్ లెహంగాలో చాలా అందంగా ముస్తాబై ఫోటోలకు ఫోజులిచ్చింది.

## కొత్త సినిమా అనౌన్స్ చేసిన సిద్దార్థ్.. ఇంట్రెస్టింగ్‌గా 'మిస్ యూ' ఫస్ట్ లుక్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 6: గతేడాది చిన్నా సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న తమిళ నటుడు సిద్దార్థ్ తాజాగా తన కొత్త ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేశాడు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం మిస్ యూ. కలథిల్ సంతిప్పోమ్, మాప్లా సింగం చిత్రాల ఫేమ్ ఎన్. రాజశేఖర్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. ఆషికా రంగనాథ్ కథానాయికగా నటించబోతుంది. ఈ మూవీ ఫస్ట్ లుక్‌ను ప్రముఖ నటుడు శివ కార్తికేయన్ ఎక్స్ వేదికగా విడుదల చేశాడు. ఈ పోస్టర్ చూస్తే.. రైల్వే స్టేషన్ నుంచి సిద్దార్థ్ వస్తున్నట్లు ఉంది. చాల రోజుల తరువాత ఈ పోస్టర్లో కొత్తగా కనిపిస్తున్నాడు. 7 మైల్స్ పర్ సెకండ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై శామ్యూల్ మాథ్యూ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. జిబ్రాన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నాడు. కరుణాకరన్, బాల, సాస్తిక రాజేంద్రన్ తదితరులు ఈ సినిమాల కీలక పాత్రల్లో నటిస్తున్నారు.




## పూజా హెగ్డే సిస్టర్‌లా ఉన్న ఈ బ్యూటీ... టాలీవుడ్‌లో కాబోయే స్టార్ హీరోయిన్!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 6:ఇన్ స్టా అకౌంట్లో ప్రగతి శ్రీవాత్సవ షేర్ చేసిన ఫొటోస్ చూసిన వారంతా...ఈమె సేమ్ టు సేమ్ పూజా హెగ్డే లా ఉందని టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అవుతుందంటున్నారు నెటిజన్లు...



## చిరంజీవి కాళ్లు మొక్కిన పవన్.. తమ్ముడి విజయంపై ఆనంద భాష్పాలతో మెగాస్టార్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 6:ఏపీ ఎన్నికల్లో కూటమి భారీ విజయం సాధించిన సంగతి తెలిసిందే. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ భారీ మెజార్టీతో పిఠాపురంలో గెలవడమే కాక జనసేన తరపున నిల్చున్న 21 మంది ఎమ్మెల్యేలు, రెండు ఎంపీలు గెలిచారు. దీంతో అభిమానులు, కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు. ఇక పవన్ కు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఏపీ ఎన్నికల్లో గెలిచాక పవన్ ఇప్పటికే చంద్రబాబుని, నరేంద్రమోదీని కలవగా తాజాగా అన్నయ్య మెగాస్టార్ చిరంజీవి ఇంటికి వచ్చారు. పవన్ కళ్యాణ్ తన భార్య అన్నా లెజనోవా, తనయుడు అకిరా నందన్ తో కలిసి అన్నయ్య మెగాస్టార్ ఇంటికి వెళ్లారు. మెగా ఫ్యామిలీ అంతా పూలు జల్లి స్వాగతం తెలిపారు. అన్నయ్యను చూడగానే పవన్ చిరంజీవి కాళ్లకు నమస్కరించాడు. చిరంజీవి ఆనందభాష్పాలతో పవన్ ని హత్తుకున్నాడు. అనంతరం చిరంజీవి భార్య సురేఖ పవన్ కి, అకిరాకు, అన్నా లేజనోవాకు బొట్టు పెట్టి హారతి ఇచ్చింది. పవన్ తన తల్లి అంజనా దేవిని హత్తుకున్నారు. చిరంజీవి పవన్ కు పెద్ద గజమాల వేసి పూల గుచ్చం ఇచ్చి స్వాగతం తెలిపారు. మెగా ఫ్యామిలీ అందరూ ఈ సంబరాల్లో పాల్గొన్నారు. దీంతో ఈ వీడియో వైరల్ గా మారింది.




## చీరకట్టుకున్న మంచులక్ష్మీ.. ఫోటోల్లో చాలా కసిగా చూస్తూ

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 6: మంచు లక్ష్మీ తన లేటెస్ట్ ఫోటోలను ఇన్?స్టాగ్రామ్?లో షేర్ చేసింది. చీరకట్టుకుని ఫోటోలకు కసిగా చూస్తూ ఫోజులిచ్చింది.



## వెకేషన్‌లో అమీ జాక్సన్.. బాయ్ ఫ్రెండ్‌తో ఎంజాయ్ చేస్తూ ....

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 6:అమీ జాక్సన్ తన లేటెస్ట్ ఫోటోలను ఇన్‌స్టాలో షేర్ చేసింది. ఈ ఫోటోల్లో అమీ చాలా అందంగా కనిపించడంతో పాటు.. ఫ్యామిలీతో బాగా ఎంజాయ్ చేస్తుంది.



Published by: Rathnasri Latha on Behale of RRR Media Patel Nagar chowrasta.. Amberpet.. Hyderabad.. Telangana. 500013 cell: 888643 1510, 9949 152838